నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 29 జూలై 2024 8 పేజీలు



# హ్యాండ్‌తో కారుకు బ్రేక్..

సూర్య మెట్‌పల్లి:-

- కోరుట్లలో బీఆర్ఎస్ కు బీటలు.
- ప్రతి పక్ష పాత్రలో ఇమడలేకపోతున్న క్యాడర్..
- కోరుట్లలో ఎమ్మెల్యేని ఏకాకి చేసేలా కాంగ్రెస్ స్కెచ్..!
- కాంగ్రెస్‌లోకి మెట్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు...

2లో










## జూలై 30 న రైతు రుణమాఫీ రెండవ విడత విడుదల

### -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు



సూర్య రాజన్న సిరిసిల్ల.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధులను ప్రభుత్వం జూలై 30న ఉదయం 11 గంటలకు విడుదల చేస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 30న ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల, రైతుల, అధికారుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది సహకార శాఖ సిబ్బంది బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో రుణమాఫీ లబ్ధిదారులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అధ్వానంగా జిమ్ పరిసరాలు

-పారిశుద్ధంపై ఎందుకింత నిర్లక్ష్యం...

2లో

సూర్య, గంభీరావుపేట







## సింగరేణి ఉత్పత్తికి అడ్డంకిగా మారిన వరుణ దేవుడు

2లో

- సుమారు నాలుగు వందల కోట్ల నష్టం

సూర్య, సెంటినరీ కాలనీ



# కేబుల్ బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దుచేసి, ప్రజాధనాన్ని రికవరీ చేయాలి.

## - నిర్మాణ పనులు పరిశీలించని అధికారులపై చర్యలు తీసుకోవాలి. - సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ నగరం కు కూతవేటు దూరంలో ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీ సదాశివ పల్లి మధ్యన నిర్మించిన కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో పూర్తిగా నాణ్యత లోపించిందని కేబుల్ బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని లైసెన్స్ రద్దుచేసి ప్రజాధనాన్ని రికవరీ చేయాలని, నిర్మాణ పనులను నాణ్యత లోపాన్ని గుర్తించని సంబంధిత శాఖ అధికారుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు గత ప్రభుత్వ హయాంలో పర్యటక కేంద్రాల అభివృద్ధి పేరుతో, స్మార్ట్ సిటీ లో భాగంగా కరీంనగర్ నగరంలో కేబుల్ బ్రిడ్జి నిర్మించారని,రెండు వందల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన తీగల వంతెన ఏడాది సంవత్సరం పూర్తి కాకముందే ఆ వంతెనపై వేసిన రోడ్డు పూర్తిగా గుంతలమేమై తారు తేలిపోయి బ్రిడ్జిపై వెళ్లాలంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వంతెన నిర్మాణం,రోడ్డు నిర్మాణం ఏమాత్రం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సదరు కాంట్రాక్టర్ నిర్మించారని, క్వాలిటీ లేని రోడ్డు నిర్మాణ%శీ% వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, నిర్మాణ పనుల నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం అధికారులు పర్యవేక్షించకపోవడం మూలంగా కోట్ల రూపాయల ప్రజాధనం ఏడాది కాకముందే దుర్వినియోగం అయ్యాయని, అధికారులు, ప్రజాప్రతినిధులు కమిషన్లకు కక్కుర్తి పడి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసినా పర్వాలేదనే విధంగా వ్యవహరించడంతో తీగల వంతెన పై రోడ్డు పూర్తిగా చెడిపోయిందని, కాంట్రాక్టర్ కూడా తన ఇష్టారాజ్యంగా వ్యవహరించి నిర్మాణం చేయడం సరైంది కాదని వెంకటస్వామి అన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 26న కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులను రోడ్డు నిర్మాణంను స్వయంగా సి.పి.ఐ జాతీయ కార్యదర్శి జాతీయ డాక్టర్ కె.నారాయణ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి లతో పాటు సి.పి.ఐ బృందం కేబుల్ బ్రిడ్జిని సందర్శించడం జరిగిందని, నిర్మాణ కాంట్రాక్టర్ పై అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినప్పటికీ అటు ప్రభుత్వం గానీ ఇటు అధికారులు కానీ పట్టించుకోలేదని నేడు కేబుల్ బ్రిడ్జి పై ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన సదరు కాంట్రాక్టు పై చర్యలు తీసుకొని, లైసెన్సు రద్దు చేసి, ప్రజా ధనాన్ని రికవరీ చేయాలని, సంబంధిత ప్రభుత్వాధికారులు నాణ్యత ప్రమా ణాలను పర్యవేక్షించడంలో అలసత్వం ప్రదర్శించినందున వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మర్రి వెంకటస్వామి కోరారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

సూర్య, వీణవంక

వీణవంక మండల కేంద్రంలోని లక్ష్మి గణపతి ఫంక్షన్ హాల్ లో 2000 - 2001 వ బ్యాచ్ కు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులకు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఆనాడు గురువులతో క్రమశిక్షణ విధేయతతో ఉండేవారమని, గురువులు నేర్పిన బాటలోనే నడుచుకొని ఈరోజు ఇంత ఉన్నత స్థాయికి ఎదిగి ఎందరికో ఆదర్శవంతలంమయ్యామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎంతో మంది ఉన్నత స్థాయిలో ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని వివిధ రంగాలలో స్థిరపడ్డామని తెలిపారు. ఈ సందర్భంగా గురువులు సత్తయ్య, రాజిరెడ్డి, కేదరీశ్వర్, రాజిరెడ్డి, లక్ష్మీనారాయణ, సాంబయ్య, అశోక్ రెడ్డి, శ్రీనివాస్ లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అమృత ప్రభాకర్, ఓరేం పూర్ణచందర్, ముద్దెర శ్రీనివాస్, తిరుపతి, ముజామిల్, అంకూస్, రామన్న, రవీందర్, లక్ష్మణ్, రవీందర్, కోమల్ రెడ్డి, రవీందర్, ఆరిఫ్, వనజ, రజిత, సునీత, పద్మ, శ్రీలత, శారద పాల్గొన్నారు.

# యువకులమంతా గంజాయి కట్టడికి కృషి చేద్దాం.

## - యువజన సంఘాల నాయకులు ఎం.రాజు

సూర్య. ఇల్లంతకుంట.



అత్యంత ప్రమాదకర మత్తు పదార్థమైన గంజాయి అనే మాటను మండలంలో లేకుండా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కయువకుడు కృషి చేయాలని మండల యువజన నాయకుడు ఎం. రాజు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల మండలంలో గంజాయి ఉపయోగించే వారి సంఖ్య పెరిగిందని, పోలీసులు కేసులు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన విషయం తెలిసిందేనన్నారు. సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడూ వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారిని కాపాడ వచ్చన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంలో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించబడు తోందన్నారు. ఇలాంటి సామాజిక సమస్యను రూపుమాపడంతో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని. ఇందులో భాగంగా ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా ఎవరిలోనైనా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు, సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా. ఉంచబడతాయని, కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.

# పెన్షనర్ల ప్రయోజనాల కోసం కృషి

సూర్య, హుజురాబాద్



పెన్షనర్ల సంక్షేమం కోసం సంఘం సభ్యులతో కలుపుకొని కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హుజురాబాద్ యూనిట్ అధ్యక్షులు ఎండి. ఉస్మాన్ భాషా అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పెన్షనర్ల సంఘం మధ్యంతర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘ%శీ% ఆర్థిక నివేదిక, ప్రధాన కార్యదర్శి నివేదిక సంఘం కార్యకలాపాలపై ప్రధాన కార్యదర్శి విష్ణుదాస్ గోపాల్ రావు వివరించారు. పలు తీర్మానాలను సభ్యులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి కోయల్ కార్ దుర్గాజీ, జిల్లా శాఖ కార్యదర్శి కొమురవేల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గణపతి రెడ్డి, గాజుల చారుదత్తు, ఆర్గనైజింగ్ కార్యదర్శి మౌటం రవిందర్, ఎర్ర కాంతమ్మ, ప్రచార కార్యదర్శి గంజి జయవర్ధన్, జిల్లా కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, కాసర్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలోని పలు వార్డులలో ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని కార్యకర్తలతో వీక్షించిన బిజెపి నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి తుర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, పట్టణ ఉపాధ్యక్షులు యాంషాని శశిధర్, సబ్బని రమేష్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గంట సంపత్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బొరగాల సారయ్య, శక్తి కేంద్ర ఇంచార్జీ కొలిపాక వెంకటేష్, బూత్ అధ్యక్షులు దేవేంద్ర, క్యాస వెంకటేష్, చత్తర్ సింగ్, రేణుక, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫోటో ఎక్స్పోకి తరలి వెళ్లిన ఫోటోగ్రాఫర్స్

సూర్య, హుజురాబాద్ .

ఫోటో, వీడియో కెమెరాల లాంచింగ్ తో పాటు ఫోటోగ్రఫీ, మిక్సింగ్ లలో మెలకువలను తెలిపే హైదరాబాదులో జరిగే ఫోటో ఎక్స్పోకు హుజురాబాద్ నుండి ఫోటోగ్రాఫర్లు ఆదివారం బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల రాజు గౌడ్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ ఆలీ కోశాధికారి హరి ప్రసాద్, చందర్ మహేష్ ప్రసాద్ శ్రీనివాస్ రమేష్ రాజు రవీందర్ రెడ్డి తదితరులు వెళ్లారు

# తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ ను కలసిన మండల ముదిరాజ్ నాయకులు

సూర్య, ఇల్లందకుంట



తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ని హైదరాబాదులో తన కార్యాలయంలో వాగొడ్డు రామన్నపల్లి ముదిరాజ్ కులస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజుల సమస్యలపై వారికి వివరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో మత్స్య పారిశ్రామిక అభివృద్ధి జరగాలని దానికి అందరూ ఐక్యతతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తెప్ప సునీల్ , కార్యవర్గ సభ్యులు నరెడ్ల అనిల్, పల్లవిని రాజు, పుట్ట శ్రీకాంత్, పుట్ట శ్రీధర్, బోద రాకేష్, అన్నారపు రాజేష్, పుట్ట రాజు, బండి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి సత్యం గౌడ్ కు జాతీయ స్థాయి సేవా రత్న అవార్డ్

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు నాగుల సత్యం గౌడ్ కు జాతీయస్థాయి సేవ రత్న అవార్డ్ ను ఫిఫ్త్ ఈవెంట్ ను పురస్కరించుకొని జాతీయస్థాయి మెగా ఎంటర్ ప్రైజెస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు సామాజికవేత్త పి. శిరీష రెడ్డి, కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్, యాక్టర్ అండ్ యాంకర్ భార్గవ్, డైరెక్టర్ టి. రుద్ర శ్రీనివాస్, ప్రముఖ వైద్యులు హెల్త్ అండ్ ఫిట్ నెస్ మోటివేటర్ అను ప్రసాద్, సామాజికవేత్తలు వేణుగోపాల్, విజయభాస్కర్, ఉమెన్ రైట్స్ సోషల్ సర్వీస్ చైర్మన్ అరుణ, ప్రముఖ వ్యాపారవేత్త సామాజికవేత్త అమృత్, జెమినీ సురేష్, శ్యాంసుందర్, వివిధ సంస్థల అధ్యక్షులు సత్యగౌడ్ సామాజిక సేవలు, వారి రచనలు, ఆధ్యాత్మిక బోధనలు గుర్తించి వీరిని జాతీయస్థాయి సేవ రత్న అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ మీటింగ్ హాల్ లో ఆదివారం సత్యంగౌడ్ కు పట్టు శాలువా కప్పి, జ్ఞాపకను అందజేసి, గురు కిరీటాన్ని, గోల్డ్ మెడల్ ను దరింపజేసి, సేవా రత్న అవార్డుతో సత్యం గౌడ్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం సత్యం గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పదాన్ని అలవర్చుకొని మానవ జన్మను సార్థకం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నృత్య కళాకారులు, ప్రముఖులు ప్రజా ప్రతినిధులు, సినీ, టివి నటులు, విద్యావేత్తలు, భక్తలు, ప్రొఫెసర్లు డాక్టర్లు, కళాకారులు, కవులు రచయితలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమానికి 50 కోట్లు ప్రకటించడం పట్ల హర్షం

సూర్య, హుజురాబాద్



బ్రాహ్మణ సంక్షేమానికి 2024 - 2025 సంవత్సరానికి 50 కోట్లు బడ్జెట్ లో ప్రకటించటం పట్ల ఉమ్మడి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు విష్ణుదాస్ గోపాల్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ పరిషత్ కు 50 కోట్లు ఇవ్వటం వలన కొంత వరకు బ్రాహ్మణ, మిగితావి కూడా పరిషత్తుకు ఇచ్చేలా తాగు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ అమౌంట్ లో ముందుగా వివేకానంద విద్య పతకం లో విదేశాలలో చదువుతున్న విద్యార్థులకు ముందుగా వారికీ చెల్లించాలని, గత ప్రభుత్వం 20 లక్షలు ఇవ్వటానికి మంజూరి ఇచ్చి ఒక్క రూపాయి కూడా చెల్లించనందున విద్యార్థులు, వారి తల్లితండ్రులు అనేక బాధలు పడుతున్నారని, అప్పులు తెచ్చి ఫీజులు కట్టుకుంటూ నానా ఇబ్బందులకు గురి అవుతున్నట్లు, ప్రభుత్వం సత్వరమే చెల్లింపునకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# చెరువు కాదు.. రహదారే

సూర్య, జూలపల్లి



మండలంలోని చీమలపేట ప్రధాన రహదారి చెరువులా మారిపోయింది. గ్రామపంచాయతీ కార్యాలయ సమీ పంలో చిన్నపాటి వర్షానికి చెరువును తలపిం చేలా ప్రధాన రహదారి మారడ ంతో ప్రయాణికులు ఇది చెరువు కాదు రహదారే అంటే నమ్మడం లేదని చీమలపేట గ్రామ ప్రజలు వాపోత ున్నారు.గత మూడు రోజుల నుండి వర్షపు నీరు రోడ్డుపైనే దాదాపు 300 మీటర్ల పొడవున మోకాలులోతు నిలిచి పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పెద్దాపూర్ నుండి ఎలిగేడుకు ప్రధాన రహదారి కావడంతో ప్రయాణికుల వాహనాలు చెడిపోయి మెకానిక్ షెడ్డుకు పోయి వేల రూపాయల ఖర్చు పెట్టుకున్నామని లబోదిబోమంటున్నారు.మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేసినా కూడా సమస్యను పరిష్కరించడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.వివరాల్లోకెళ్తే గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలోని ప్రధాన రహదారి చెరువుల మారడానికి ఏనుగుల బాపు అనే గ్రామస్తుడు ఇటీవల ఇంటి నిర్మాణం చేయడమే కారణమని పంట పొలాల నుండి వర్షపు నీరు సమీపంలోని దామర చెరువులోకి వెళ్లడానికి పూర్వంలో ప్రభుత్వం నిర్మించిన కల్వర్టును మూసివేసి,మొరం పోసుకొని రోడ్డు కంటే ఎత్తులో ఇంటిని నిర్మాణం చేయడం,పక్కనే మరో వ్యక్తి కూడా గోడ నిర్మాణం చేయడంతో వర్షపు నీరు చెరువులోకి పోకుండా అడ్డు కావడంతో రోడ్డు కాస్త చెరువుల మారిపోయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాసరగొండ బక్కయ్య అనే వృద్ధుని ఇంటిలోకి వరదనీరు వెళ్లి చెరువును తలపించేలా మారిపోయింది. బీద కుటుంబం కావడంతో అధికారులు పట్టించుకోవడం లేదని రాజకీయ నాయకులకు ఉన్నత వర్గాల ప్రజలకు పనిచేసినట్లు బీద ప్రజలకు చేయారని ఆరోపించారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వరదనీరు చెరువులోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు. మండలాధికారులు స్పందించకుంటే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు వెళ్లి కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.


# సూర్య
www.suryaa.com
జగిత్యాల
సోమవారం 29 జూలై 2024


## పెన్షనర్లకు టీఎన్జీఓల అండ

**సూర్య జగిత్యాల**

టీ ఉద్యోగుల జేఏసీ అనుబంధ అసోసియేషన్ అయిన తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ పెన్షనర్లకు అండగా ఉంటామని టీ ఎన్జీవోల జగిత్యాల జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్ ,రెవెన్యూ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్ లు అన్నారు. ఆదివారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్ ,ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్ హాజరయ్యారు.ఈ సమావేశంలో పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కోరారు. నాలుగు కరువు భత్యాలు వెంటనె విడుదల చేయాలని,ఐ.ఆర్.5 శాతం ను 20 శాతం కు పెంచాలని,కమ్యూటేషన్ 15 సంవత్సరంల నుంచి



12 సంవత్సరంలకి కుదించాలని, అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలను అందించాలని, మార్కెటింగ్, దేవాదాయ,( గంథాలయ ,అటానమస్ బాడీ సిబ్బందికి ఈ.హెచ్.ఎస్.సౌకర్యాలు కల్పించాలని, జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉద్యోగుల, ఉపాధ్యాయులు,¬ ఎన్షనర్లు,జర్నలిస్టుల ఉచిత వైద్య సౌకర్యాల కోసం వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని,¬ ఎన్షనర్స్ సమస్యల సత్వర పరిష్కారం కోసం పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని ,వైద్య ఖర్చుల బిల్లులు మూడు మాసాల లోపే చెల్లింపులు చేయాలని,తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పెన్షనర్లకు ప్రత్యేక ప్రోత్సాహక భత్యం ప్రతి నెల చెల్లించాలని ప్రభుత్వంను కోరుతూ సమావేశం తీర్మానించింది. ప్రతి నెల మొదటి తేదేనే పెన్షనర్లకు పెన్షన్లు అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంనకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో టీ ఎన్జీవోల జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర రెడ్డి,కోశాధికారి షాహిద్ బాబా,పెన్షనర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి సత్యనారాయణ,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,జ గిత్యాల అధ్యక్షుడు బి.రాజేశ్వర్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, జిల్లా,మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సౌదీలో అదృశ్యమైన బీర్పూర్ వాసి కుటుంబాన్ని పరమర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన కందుల తిరుపతి గత 8 నెలల నుండి కుటుంబ సభ్యులకు ఫోను ద్వారా అందుబాటులోకి రాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు సౌదీలో అదృశ్యమైనట్టు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదివారం బీర్పూర్ లోని వారి నివాసంలో కుటంబ సబ్యులను కలిసి వివరాలు తెలుసుకున్నారు., వెంటనే దీనిపై లేఖ రాస్తానని ఆచూకీ తెలుసుకునే విధంగా ప్రయత్నిస్తానని తిరుపతి కుటుంబానికి తెలిపారు.

## శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా వుండాలి

**- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. పేట భాస్కర్**

**సూర్య -కోరుట్ల**



వర్షపు జల్లుల ప్రారంభం నుండి గ్రామ దేవతలను పూజించడంలో ప్రజలు ముందున్నారని చివరి ఆదివారం రోజున శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి చల్లని దీవెనలు కోరుతూ ప్రజలను సుభిక్షంగా వుంచాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మరియు సంఘ నాయకులు,మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో బోనాలతో శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి దేవాలయం వరకు డప్పు చప్పుళ్ళతో ఊరేగింపుగా వెళ్లి పూజలు నిర్వహించారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని మాదిగ, మాల కుల సంఘాల ఆద్వర్యంలో శ్రీ ముత్యాల పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈవేడుకల్లో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలో అన్ని కులాల పూర్వీకులు ఆనవాయితీగా కొలుస్తున్న శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చుడంలో ప్రసిద్ధిగాంచిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, కుల సంఘ అధ్యక్షులు శనిగారపు రాజేష్, మోర్తాడ్ రాజశేఖర్, చిట్యాల ప్రభాకర్,చిట్యాల లక్ష్మణ్, కృష్ణంరాజు,జానీ, రాజ గంగారాం, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

**సూర్య కోరుట్ల టౌన్**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని వసతి గృహాలను మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి తనిఖీ చేశారు. కల్లూరు రోడ్డు బాయ్స్, సోషల్ వెల్ఫేర్ అగ్రికల్చర్ ఉమెన్స్ కాలేజ్ అలాగే అల్లమ్మయ్య గుట్ట వెటర్నరీ కాలేజ్, మెట్పల్లి రోడ్డు, పాలిటెక్నిక్ కాలేజ్ వసతి గృహలను ఆయన తనిఖీ చేసి ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ చేస్తూ, కిచెన్ బాత్రూమ్స్ ఫుడ్, వాటర్ మొదలైన వాటిని పరిక్షించారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జై హనుమాన్ దీక్ష సేవా సమితి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణానికి చెందిన ఇందూరి నర్సింహచారి అనే నిరుపేద యువకుడు ఇటీవల మృతి చెందగా బాధిత మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న జై హనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు.మృతుడు జై హనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యుడు కావడంతో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో తోటి సభ్యులందరూ పోగుచేసిన 40 వేల రూపాయల డబ్బులతో పాటు జై హనుమాన్ దీక్ష సేవా సమితి నుండి 10 వేల రూపయలను కలిపి మొత్తం 50 వేల రూపాయలను బాధితుడి చెల్లెలు పేరు మీద బ్యాంకులో డిపాజిట్ చేసి బాండ్ తో పాటు, బియ్యం పప్పులను అందజేసి ఆర్థికంగా అండగా నిలిచారు.ఈసందర్భంగా మృతుని కుటుంబానికి అండగా ఉంటామని జై హనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో జై హనుమాన్ దీక్ష సేవ సమితి సభ్యులు గజం శంకర్,జంగం అనీల్,బాలె మహేష్,మూడపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- డా. ముస్కు జైపాల్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**



వర్ష కాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జగిత్యాల జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డా. ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఒక డెంగీ కేసు నమోదు కావడం తో వారి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. కాలనీ ల్లో మురికి కాలువలు, ఇళ్లను పరిశీలించి నిల్వ ఉన్న నీటిని చెత్తను తొలగించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ డెంగీ బారిన పడినవారు వైద్యుల సూచనలు పాటిస్తూ మందులు వాడి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చేందిన నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చేక్కులు ఆదివారం ఉమ్మడి సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసె జితేందర్ యాదవ్ పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన దూట లక్షిమి కి రూ, 46.000, మంతేన వేంకట లక్ష్మికి రూ, 41.500, బట్టల మౌనిక కు రూ, 17,000 మొత్తం రూ. 1,04,500 పంపిణీ చేశారు. నిధుల మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్సీ జీవన్ రేడ్డికి లబ్దిదారులు కృతజ్ఞతలు తేలిపారు.

## విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి...

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్...**

**సూర్య మెట్పల్లి:-**



అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వైద్యులను ఆదేశించారు. మూడు రోజుల క్రితం మెట్పల్లి మండలం పెద్దపూర్ గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురై హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఫకీర్ కొండాపూర్ గ్రామనికి చెందిన ఆదేపు గణేష్, మెట్పల్లి పట్టణానికి చెందిన రాపర్తి హర్షవర్ధన్ అనే విద్యార్థులను ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.డాక్టర్స్ తో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించలని సూచించారు.. అసెంబ్లీ సమావేశాలు ఉండటం వలన నియోజకవర్గంలో లేనని అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే పాఠశాలను సందర్శించి భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని తెలిపారు..

## మైసమ్మ తల్లికి బోనం సమర్పించిన గణేష్

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణంలోని 31 వార్డు కౌన్సిలర్ పెండెం గణేష్ ఆదివారం మైసమ్మ తల్లికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ వార్డు ప్రజలు, పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సుభిక్షంగా పండాలని మైసమ్మ తల్లిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు,వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి జారిపడి గీతకార్మికునికి తీవ్ర గాయాలు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయికి చెందిన పొన్నం బుమన్న గౌడ్ ఆదివారం తాళ్లధర్మారం గ్రామ శివార్లలో ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇతన్ని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## జగిత్యాలలో వన మహోత్సవం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ లో గల సిఎస్ఐ వెస్లీ చర్చి ఆవరణలో ఆదివారం నాడు ఆరాధన అనంతరం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయం సభ్యులు ఒక్కొక్కరు ఒక్కో మొక్క ను నాటారు. ఈ సందర్భంగా ఫాస్ట్రేట్ చైర్మన్, ఆలయ గురువు జీవరత్నం మాట్లాడుతూ మొక్కలను నాటడం వల్ల కలిగే పర్యావరణ ప్రాముఖ్యతను వివరించారు. నాటిన ప్రతి ఒక్కరు సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు.కాగా ఈ వన మహోత్సవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వసతి గృహంలో శుభ్రత పాటించాలి

**- అడిషనల్ కలెక్టర్ ప్రదీప్ రెడ్డి**

**సూర్య మెట్పల్లి:-**



వసతి గృహంలో శుభ్రత పాటించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పట కప్పు డు గమనించాలని అడిషనల్ కలెక్టర్ ప్రదీప్ రెడ్డి ఆదేశించారు.ఆదివారం పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని సందర్శించి వసతి గృహంలో గదులను, వంట సామాగ్రిని పరిశీలించారు. వసతి గృహంలోని గదులను, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ మూడు రోజులకు ఒకసారి వసతి గృహాన్ని పరిశీలించాలని ఆదేశించారు. ఆయన వెంట కమిషనర్ మోహన్, డీ ఈ నాగేశ్వర్ రావు, ఇంచర్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మారు విష్ణు వర్ధన్ రెడ్డి, ముజీబ్, నర్సయ్య, అశోక్, నిజాం, నరేష్, లు ఉన్నారు.



సూర్య
దినపత్రిక
www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 29 జూలై 2024 5


# ఈ-పీఎఫ్, ఈఎస్ఐ అడిగితే ఉద్యోగం పీకేసార్

## -ఆధార్ సెంటర్ ఆపరేటర్ ఆవేదన

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈ-పిఎఫ్, ఈఎస్ఐ, జీతం అడిగినందుకు ఉద్యోగం నుంచి తొలగించారని సెంటినరీ కాలనీ కి చెందిన ఆధార్ ఆపరేటర్ బాలసాని దేవరాజ్ గౌడ్ ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. సెంటినరీ కాలనీ ఎస్ బి ఐ బ్యాంకు లో హైదరాబాద్ కి చెందిన బ్లూ త్రి ఐటి సొల్యూషన్స్ సంస్థ ద్వారా ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసానని తెలిపారు. 28.08.2018 నుండి 30.11.2023 వరకు ఇక్కడ పని చేస్తుండగా తొలగించారని అన్నారు. తనకు రావాల్సిన అదనపు జీతం, ఈ-పిఎఫ్, ఈఎస్ఐ ల గురించి అడిగినందుకు తొలగించారని తెలిపారు. ఈ విషయం పై కరీంగర్ లేబర్ డిపార్ట్మెంట్ కి చెందిన అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కి ఫిర్యాదు చేసానని తెలిపారు. అదే విధంగా 08.04.2024 న ఆర్ టి ఐ/010/2023-24 ప్రకారం ఎస్ బి ఐ బ్యాంకు లో వివరాలు తీసుకోగా రూ.18 వేలు జీతం చెల్లిస్తున్నట్లు ఉందన్నారు. ఈ జీతం లో అనేక పెనాల్టీ లు వేసి నష్టం చేసారని తెలిపారు. దీనికి తోడు హైదరాబాద్ లో కూకట్ పల్లి ఈ-పిఎఫ్ కార్యాలయంలో 19.07.2024 న అధికారులకు ఫిర్యాదు



చేసానని తెలిపారు. 19.06.2024 న హైదరాబాద్ లోని రాష్ట్ర కార్మిక శాఖ డైరెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎస్ బి ఐ బ్యాంక్ కార్పొరేట్ కార్యాలయం కు ఎన్ని మెయిల్స్ చేసిన వారు స్పందించలేదని తెలిపారు. బ్లూ త్రి ఐటి సొల్యూషన్స్ సంస్థ వారికి ఎన్ని సార్లు ఫోన్ చేసిన స్పందించలేదని తెలిపారు. గత ఆరు నెలలుగా ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడంతో తనకు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.



## దప్పు వాయిద్యాలతో ముత్యాల పోచమ్మ బోనాలు...

**సూర్య-పెద్దపల్లి టౌన్**

ముత్యాల పోచమ్మ వాడ భక్తులు పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. ప్రతీసంవత్సరం ఆషాడ మాసం సందర్భంగా చివరి ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించడం ముత్యాల పోచమ్మ వాడ భక్తుల ఆనవాయితీ. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకొని బోనాలు సమర్పించారు. ముత్యాల పోచమ్మ నుండి భక్తులందరూ బయలుదేరి పోచమ్మ వాడ నుండి మెయిన్ రోడ్ జండా చౌరస్తా మీదుగా బాణాసంచాలు కాల్చుకుంటూ పెద్దపల్లి పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతోలి ఉండాలని సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని అందరు సుఖ సంతోషాలతో ఉండా లని అందరి ఆరోగ్యం చల్లగా కాపాడాలని , పెద్దపెల్లి లో జరిగే వాణిజ్య వ్యాపార సంస్థలు బాగుండాలని ముత్యాల పోచమ్మ తల్లికి మొక్కు లు చెల్లించారు .

## పంచాయతీ ఎన్నికలకు కసరత్తు ప్రారంభించిన ప్రభుత్వం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఫిబ్రవరి-01 వ తేదీన సర్పంచ్ ల పదవీ కాలం ముగిసిన విషయం విదితమే. ఈ క్రమంలో పార్లమెంటు ఎన్నికలు రావడం జరిగింది. ప్రస్తుతం 6 నెలల నుండి గ్రామాలలో సర్పంచ్ లు లేకపోవడంతో పరిపాలన గాడిన పడటం లేదు. ఈ సందర్భంగా 2వ సాధారణ పంచాయతీ-2024 ఎన్నికలకు ఎలక్ట్రోల్ రూల్స్ తయారీకి, ప్రచురణకు ఐదుగురు డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహణకు 32 జిల్లాల నుండి ఆపరేటర్లను పంపించాలని కలెక్టర్లకు పంచాయతీరాజ్ సెక్రటరీ ఎం.అశోక్ కుమార్ లేఖ రాశారు. వీరికి అసెంబ్లీ ఓటర్ల లిస్ట్,వార్డ్ వారిగా తయారు చేయడం వంటి పనులపై శిక్షణ ఇస్తారు.

## కోడి పందెం రాయుళ్ల అరెస్ట్

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ మండలం పెంచికలపేట గ్రామ శివారులో కోడి పందెం ఆడుతున్న వారిని పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని కమాన్పూర్ ఎస్ఐ మామిడాల చంద్రశేఖర్ తెలిపారు. రెండు పందెం కోళ్ళు, రూ.4730/-, రెండు సెల్ ఫోన్ లు, నాలుగు బైక్ లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. మాడుగుల రాము, మాడుగుల నీల ప్రసాద్, ధనాల రాజు లను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## బోనమెత్తిన చైర్మన్ దాసరి మమతా రెడ్డి

**సూర్య- పెద్దపల్లి టౌన్**



పట్టణంలోని 12వ వార్డు సాగర్ రోడ్డు మున్నూరు కాపు ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ తల్లి బోనాల పండుగ సంద ర్భంగా పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డి ముఖ్యఅ తిథిగా హాజరై బోనమెత్తి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని ప్రజలందరూ అమ్మవారి దయతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని రైతులందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సరేశ్ బాబు, వార్డు ప్రముఖులు పాల్గొన్నారు.

**కౌన్సిలర్ ప్రత్యేక పూజలు...**

పెద్దపల్లి పట్టణ శివారులోని ఎల్లమ్మ చెరువు కట్ట, మినీ ట్యాంక్ బండ్ వద్ద గల శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయం ఆషాడ మాసం బోనాల కార్యక్రమంలో 18 వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ పాల్గొని మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. 18 వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలంలోని గుండారం గ్రామంలో ఉద్యోగులుగా విధులు నిర్వహించి బదిలీ పై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి గర్రెపల్లి నరేష్, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు పి. స్వరూప, మల్లయ్య, సతీష్ ఉపాధ్యాయులకు ఆదివారం ఆ గ్రామ ప్రజలు శ్రీలక్ష్మి గార్డెన్ లో ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. వారికి తమ గ్రామ ప్రజల తరఫున జ్ఞాపికలతో పాటు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆరిపోద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ సూదాటి కోటేశ్వర్ రావు, మాజీ సర్పంచ్లు ఆకుల ఓదెలు, ఆకుల గట్టయ్య, పిడుగు నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ రాచకొండ చంద్రమౌళి, సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్, వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓసీపీ-2 గని ప్రమాదం పై చర్యలకు రంగం సిద్ధం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓపెన్ కాస్ట్-2 ప్రాజెక్టు లో జరిగిన ప్రమాద సంఘటన పై చర్యలకు యజమాన్యం సిద్ధమైనట్టు తెలిసింది. ఈ నెల 17వ తేదీన ఓసీపీ-2 ప్రాజెక్టులో ఫిట్టర్ ఉప్పల వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూర్ గాదం. విద్యాసాగర్ మృతి చెందిన విషయం విదితమే. చిన్న తప్పిదం వల్ల ఈ సంఘటన జరిగిందని అధికారులు రిపోర్టు ఇచ్చినట్లు తెలిసింది. దీనిలో భాగంగా పలువురు అధికారులు విచారణలు పూర్తి చేసి నివేదికను యాజమాన్యం కు అందించారని తెలిసింది. దీనిలో భాగంగా కొంతమంది అధికారులపై వేటు తప్పేటట్టు లేదు. ముఖ్యంగా జనరల్ షిఫ్ట్ మైనింగ్ అధికారిపై సస్పెన్షన్ కు రంగం సిద్ధమైనట్లు తెలిసింది. మేనేజర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కు షోకాజ్ నోటీసు ఇవ్వనున్నట్లు తెలిసింది. దీనికి తోడు వీరిపై బదిలీ వేటు పడనున్నట్లు తెలిసింది.

## పోచమ్మ తల్లి బోనమెత్తిన చిన్నారి సహస్ర

**సూర్య - సుల్తానాబాద్**



ఆషాడ మాసం సందర్భంగా సుల్తానాబాద్ మండలంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గత పదేళ్ల నుండి ప్రతి యేటా జరుపుకుంటున్న బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన జర్నలిస్ట్ సుంక మహేష్-వాసవిల కూతురు చిన్నారి సుంక సహస్ర పోచమ్మ తల్లి బోనం ఎత్తి అమ్మవారికి తీర్థ ప్రసాదాలు సమర్పించుకుంది. పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, ఊరు వాడలను సల్లంగ సూడాలని, పాడి పంటలు బాగుండాలని పోచమ్మ తల్లిని కోరుకున్న సహస్ర మొక్కులు చెల్లించుకుంది. సహస్ర వెంట సత్యమ్మ, సాయి సత్యక్, శ్యామ్, రమ్య, రుత్విక్ సాయి,అన్విత్ సాయి ఉన్నారు.

## జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సింగరేణి ఆర్.కే-5 వ గని

**సూర్య, సెంటినరీ కాలనీ**




దేశవ్యాప్తంగా బొగ్గు గనులకు ఇచ్చే జాతీయ స్థాయి అవార్డును సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ డివిజన్ లోని రవీంద్రఖని(ఆర్.కే)-5వ గని అవార్డు అందుకుంది. కొలకత్తాలో ఆదివారం జాతీయ స్థాయి అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. మైన్ సేఫ్టీ అవార్డు 2024 కింద సింగరేణి లోని ఆర్.కే-5 వ గనికి 'కోల్ అండర్ గ్రౌండ్ స్మాల్ క్యాటగిరి ' కింద అవార్డు దక్కింది. ఈ అవార్డును సింగరేణి సంస్థ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్ రెడ్డి (జీవీ రెడ్డి), గని మేనేజర్,డీవై డీజీఎం ఎండీ. అబ్దుల్ ఖాదీర్ లు మైనింగ్ డీ.జీ.ఎం.ఎస్ ప్రభాత్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. సింగరేణి సంస్థకు అవార్డు దక్కడం పట్ల సీ అండ్ ఎండీ నునావత్ బలరాం,డైరెక్టర్ లు ఎన్ వి కే శ్రీనివాస్(ఆపరేషన్స్),డీ. సత్యనారాయణ రావు(ఈ%ఌ%ఎం), తెలంగాణ ప్రాంతానికి చెందిన కోల్ ఇండియా టెక్నికల్ డైరెక్టర్ బి.వీరారెడ్డి, శ్రీరాంపూర్ డివిజన్ జీఎం సంజీవ రెడ్డి, గని ఏజెంట్ ఏ.వి.రెడ్డి, సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, తదితరులు అభినందనలు తెలిపారు.

## కృష్ణవేణిలో ఆషాడ మాస బోనాల సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఆషాడ మాస బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ బోనాలకు విద్యార్థులు పోతురాజు వేషాలలో వచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులలో, బోనాలతో హాజరైనారు. భారత రత్న, భారత క్షిపణి పితామహుడు ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ 9వ వర్ధంతి కారణంగా ఆయన ఫోటో కి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతరత్న ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ గురించి, వారు మన దేశానికి చేసిన కృషి ని గురించి వివరించారు. ఆయన మీలాంటి ఎందరో విద్యార్థిని, విద్యార్థులకు ఆదర్శ ప్రాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు ముత్తారం మండల రైతుల వినతి.

**సూర్య ముత్తారం**



ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు ముత్తారం మండలంలో ఎన్ హెచ్163 జీ రోడ్డులో భూములు కోల్పోయిన రైతులు మాకు ఒక్క ఎకరానికి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వినతి పత్రం అందజేశారు. శ్రీధర్ బాబు కలెక్టర్ కోయా శ్రీహర్ష కు ఫోనులో మాట్లాడి మంథని రామగిరి మండలాలకు సంబంధించిన రైతులకు చెల్లించే అంతా నష్టపరిహారం ముత్తారం మండల రైతులకు అదే ధర చెల్లించాలని ఫోన్లో కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మైనార్టీ మండలాధ్యక్షులు వాజీద్ పాషా, కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగమోహన్ రెడ్డి, చాంద్ పాషా, జంగ మోహన్ రెడ్డి, దేశిని రాజేశం ముత్తారం మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

సూర్య, హుజురాబాద్

**తమ చిన్ననాటి అనుభవాలను స్మరించుకుంటూ, నాటి ఉపాధ్యాయులను సన్మానిస్తూ ఆనందోత్సాహాల మధ్య పూర్వ విద్యార్థులు సమావేశాన్ని నిర్వహించుకున్నారు.**



**జూనియర్ కళాశాల విద్యార్థులు....**

హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1986 - 88 సంవత్సరంలో ఇంటర్ సీఈసీ చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం మధువని గార్డెన్ లో సమావేశ%శీ% జరిగింది. ఈ సందర్భంగా తమ ఉపాధ్యాయులను సత్కరించి వారి బోధనల వల్లనే తాము ఉన్నత స్థాయికి ఎదిగామని పలువురు విద్యార్థులు వివరించారు. చదువుకున్న సమయంలో తాము చేసిన పనులు, ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల వేణు, సదానందం, కొమురవెల్లి విజయ్, ఇంజమూర్ వేణు, మౌటం సదానందం, గంగిశెట్టి సంపత్, రవీందర్ రావు, లెక్చరర్ శంకర్ రావు, నల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఉషోదయ విద్యార్థుల సమావేశం....**

హుజురాబాద్ ఉషోదయ స్కూల్ 2002 - 03 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా గురువులను సత్కరించి, ఆలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వ్యవస్థాపకులు మండల వీరస్వామి, ఉపాధ్యాయులు చిలుకమారి సత్యరాజ్, గునిగంటి శ్రీనివాస్, మండల సత్యనారాయణ, శ్రీనివాస్ చారి, రేణుక, ఫరీదా భాను, సంపత్, కనకం శ్రీనివాస్, సురేష్, సృజన్, రమాదేవి, సృజన, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సమ్మేళనం..**

హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004 - 05 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సాయి రూప గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించి చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్ల మహేందర్, గిరిజా దేవి, భూపతి లక్ష్మి, చిమ్ముల రాజేందర్, రంగు దామోదరా చారి, బొంగోని వేణు, విద్యార్థులు మిడిదొడ్డి రాజు, తిప్పారపు నాగరాజు, బొడ్డు అనిల్, సిద్ధమల్ల వెంకటేష్, ఆలకుంట ఎల్లయ్య, జెట్టి నరేష్, నవీన్, కనకం శ్రీలత, కిరణ్మయి, బుర్ర కిరణ్మయి పాల్గొన్నారు.

# వసతి గృహాలను తనిఖీ చేసిన మండల అధికారులు

సూర్య,రాయికల్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఉన్న వసతి గృహాలను ఎంపీడీవో చిరంజీవి, ఎం పి ఓ సుష్మ తనిఖీ చేశారు.రాయికల్ మండలంలోని అల్లీపూర్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల వసతి గృహం,ఉప్పు మడుగు కేజీబీవీ,వడ్డె లింగాపూర్ లోని గిరిజన మినీ గురుకులం,రాయికల్ పట్టణంలోని బిసి మరియు ఎస్సీ వసతి గృహాలను మండల అభివృద్ధి అధికారి బి.చిరంజీవి తనిఖీ చేశారు. అలాగే ఇటిక్యాలలోని మోడల్ స్కూల్,జగన్నాథ్ పూర్ గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాలను మండల పరిషత్ అధికారిని సుష్మ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు ఆయా వసతి గృహాలలోని సమస్యలను విద్యార్థులు, సిబ్బంది ఉపాధ్యాయుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.అనంతరం వసతి గృహాల లోని మరుగుదొడ్లు,వంటగదులు,విద్యార్థులు పడుకునే బెడ్లు,అదేవిధంగా విద్యార్థులకు సంబంధించిన వస్తువులను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు,అలాగే కావాల్సిన సామాగ్రి, ఇతరత్రా సమస్యల వివరాలను, విద్యార్థులకు సమకూర్చాల్సిన వసతులను సంబంధిత వసతి గృహాల ప్రధానోపాధ్యాయులచే,వార్డెన్స్ లతో వివరాలు తెలుసుకొని,ఇట్టి నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపనున్నట్లు ఎంపీడీవో చిరంజీవి తెలిపారు.ఈ సందర్భంగా వసతి గృహాలలో సంబంధిత గ్రామ, మున్సిపల్ అధికారులతో పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టారు.అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించేలా,విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించి,మెరుగైన చికిత్సలు అందజేయాలని సంబంధిత వసతి గృహాల అధికారులకు ఎంపీడీవో సూచించారు.అలాగే వసతి గృహాలలో ఉన్న విద్యార్థినిల ఆరోగ్యం పట్ల,వారి వ్యక్తిగత శుభ్రత పట్ల వసతి గృహాల్లోని ఉపాధ్యాయినిలు అవగాహన కల్పిస్తూ,రక్షణ చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అధికారిని సుష్మ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల వసతి గృహాల ప్రిన్సిపాల్ లు శోభారాణి, వార్డెన్ లు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# జీడీకే-2 ఇంక్లైన్‌లో గాయపడ్డ ఉద్యోగులకు ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ పరామర్శ

13 సూర్య సెంటినరీ కాలనీ

ప్రాణాపాయం లేదని సీఎండీకి తెలిపిన వైద్యులు

సింగరేణి భవన్, జులై 28, 2024

రామగుండం-1 ఏరియాలోని జీడీకే-2 ఇంక్లైన్ లో శనివారం రూఫ్ ఫాల్ జరిగిన ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న సింగరేణి ఉద్యోగులు సంపత్, శంకర్, నోయల్ రాజ్‌లను సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఆదివారం పరామర్శించారు. మొదటగా శ సంపత్‌ని కలిసి త్వరలోనే కోలుకుంటావని మనో ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం ఇతర ఉద్యోగులు శంకర్, నోయల్ రాజ్‌ను కలిశారు. వైద్యం అందిస్తున్న డాక్టర్ల బృందంతో మాట్లాడారు. ముగ్గురు ఉద్యోగులకు ప్రాణాపాయం లేదని వారు సీఎండీకి తెలిపారు. ఖర్చుకు వెనకాడకుండా నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన వారికి సూచించారు. ఆ తర్వాత వారి కుటుంబ సభ్యులను కలసి ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని.. త్వరలోనే వారు పూర్తిగా కోలుకుంటారని భరోసా ఇచ్చారు. ముగ్గురు ఉద్యోగులకు అందుతున్న వైద్య సేవలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని డివైసీఎంవో డాక్టర్ బాలకోటయ్యను ఆదేశించారు.





# అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలి.

- మరిమడ్ల లో సంస్మరణ సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న గ్రామీణ పేదల సంఘం నాయకులు

సూర్యకోనరావుపేట

అమరవీరులు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు,తరిమెల నాగిరెడ్డి ల సంస్మరణ సభను విజయవంతం చేయాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటాద్రి కోరారు. కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో యూసీసీఆర్ఐ (ఏంఎల్) పార్టీ, గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో సంస్మరణ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 31న కరీంనగర్ ప్రెస్ క్లబ్ భవన్లో కామ్రేడ్ రాజమల్లు అధ్యక్షతన అమరవీరులైన దేవులపల్లి వెంకటేశ్వరరావు, నాగిరెడ్డిల సంస్కరణ సభ జరుగుతుందని, ఈ సభకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం నాయకులు తాటిపాముల శ్రీనివాస్, జింక సుధాకర్, తిక్కల రాజు, గోవర్ధన్, కుమ్మరి దిలీప్, శివరాం దేవయ్య సక్కుబాయి నాయకులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

సూర్య, రాయికల్

రాయికల్ పట్టణంలోని వడ్డెర కాలనీకి చెందిన అల్లెపు రాజశేఖర్(35) అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు రాయికల్ ఎస్సై టి. అశోక్ తెలిపారు.ఆయన వివరాల ప్రకారం మృతుడు తన భార్యతో గొడవపడగా, తన భార్య పుట్టింటికి వెళ్ళిపోయిందని,మనస్థాపానికి గురై శనివారం ఇంటి నుండి వెళ్లి పోయి రాయికల్ గ్రామ శివారులోని మామిడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు.కాగ మృతుని అన్న అల్లెపు రవి ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని,దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# లూపస్ వ్యాధితో మృతి

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన కట్ట సాహితీ లూపస్ అనే వ్యాధితో మృతి చెందింది. గ్రామానికి చెందిన కట్ట సత్యనారాయణ కూతురు సాహితీ లూపస్ అనే వ్యాధితో బాధపడుతుంది. దీంతో ఆమెకు హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. సాహితీ మృతితో ఊరిలో విషాదఛాయలు చోటుచేసుకున్నాయి. మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి నివాళులర్పించారు.



# నారాయణలో బోనాల వేడుకలు

సూర్య సిరిసిల్ల టౌన్

ఆషాడ మాసం పురస్కరించుకొని సిరిసిల్లలోని నారాయణ పాఠశాలలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల నారాయణ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల వేషధారణలు, పోతరాజు అలంకరణలో అందరిని ఆకట్టుకున్నా యి.విద్యార్థుల వేషధారణలో నృత్యాలు చేస్తూ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం అ న్నం చైతన్య రావు,ఆర్ఐ.సత్యం రావు,ప్రిన్సిపాల్ జిమెల్ విజ్జు,డీన్. మహేష్, ఏవో బి.రాజేశం,విద్యార్థులు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలసీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వానిది దోపిడీ పాలసీ

**- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి - కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల బడ్జెట్**

**- గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకులకు అప్పనంగా భూముల అప్పగింత**

**- సిరిసిల్ల నేత కార్మికుల కష్టాలకు కారణం కేటీఆర్ కాదా? - బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతి బండారం బయటపెడతా..**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కాంగ్రెస్ పార్టీది ప్రజా పాలసీ అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దోపిడీ పాలసీ అని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో పాలసీ అంటూ లేదు అని బిఆర్ఎస్ అదినేత కెసిఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. కెసిఆర్ బడ్జెట్ సమావేశాలకు ముళ్ళ మీద కూర్చున్నట్టు కూర్చొని వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. పగటివేషగాళ్లకు పని మొదలైంది అన్నట్టు కేటీఆర్ తన అనుచరగణంతో కాళేశ్వరం ప్రాజెక్టుకు వెళ్లి సెల్ఫీలు తీసుకుంటున్నాడని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది,కుంగింది బిఆర్ఎస్ సమయంలో కాదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్ పేరు మీద 1,40,000 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించిన ఆయన, ప్రాజెక్ట్ విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు నడుచుకుంటున్నామని వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభినవ



గోబెల్స్ అంటూ విమర్శించిన కేకే, తమ చేతుల్లోని కొన్ని సంస్థల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నేత కార్మికుల ఆత్మహత్యలపై గత ప్రభుత్వంలో జరిగిన బండారాన్ని త్వరలోనే బయటపెడతానన్న ఆయన, సిరిసిల్ల నేతన్నలకు కోట్లాది రూపాయల బకాయిలు పెట్టింది,కరెంటు సబ్సిడీ తొలగించింది బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే నన్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను అప్పనంగా తమ పార్టీ నాయకులకు అప్పగించారని ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. ల్యాండ్ అసైన్మెంట్ కమిటీ లేకుండా, ఎలాంటి గ్రామపంచాయతీ తీర్మానాలు లేకుండా, ఎటువంటి ప్రభుత్వ ప్రొసీడింగ్స్ కూడా లేకుండా, వేలాది ఎకరాలు బిఆర్ఎస్ నాయకులకు అప్పనంగా అప్పగించారని,త్వరలోనే ఆ బండారం బయటపెడతానని కేకే మహేందర్ రెడ్డి వెల్లడించారు. తనను గెలిపిస్తే వారానికి మూడు రోజులు సిరిసిల్లలోనే ఉంటాను అన్న కేటీఆర్ సిరిసిల్ల ప్రజల సమస్యలు పరిష్కరించడానికి సిరిసిల్లకు వస్తున్నాడా అని ప్రశ్నించారు. కేటీఆర్ ఎప్పుడైనా అసెంబ్లీలో సిరిసిల్ల వేతనాల కష్టాలపై మాట్లాడారా అని కేకే ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు చేసేవి అన్ని పెయిడ్ ఉద్యమాలని, అన్ని ప్రభుత్వ శాఖలను నిర్వీర్యం చేశారని, రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారని ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో గత ప్రభుత్వంపై కేకే మహేందర్ రెడ్డి ఆరోపణలు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కామిని వనిత, పట్టణ అధ్యక్షురాలు వెలుమల స్వరూప, మైనారిటీ జిల్లా శాఖ నాయకులు ఎండీ కాజా,కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, పిట్టల శ్రీకాంత్, బూట్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి పాటుపడాలి...

## - ప్రొఫెసర్ కాశీం

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం దళితులకు వ్యవసాయ భూములు లేవని,గత ప్రభుత్వం దౌర్జన్యంగా లాక్కున్న భూములను తిరిగి దళితులకు అప్పగించి పట్టాలు ఇవ్వాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో దళితులు సామాజిక న్యాయం పై సెమినార్ నిర్వహించారు. అన్నగారు సాధికారత దళితులు ఆదివాసులు, ఇతర వెనుకబడిన తరగతుల వంటి అణగారిన వర్గాల విద్య,సాధికారత కోసం అనుసరించాల్సిన చర్యల పై సెమినార్లు కులంకుషకంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ఉ స్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం ముఖ్యఅతిథిగా హాజరై



మాట్లాడారు. ఈ భారతదేశంలో 90 శాతం దళితులకు భూములు లేవని ఇతరులపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక దళితుల వద్దనైతే భూములు ఉన్నాయో దౌర్జన్యంగా ప్రభుత్వాలు లాక్కున్నాయని గుర్తు చేశారు .ప్రస్తుత ప్రభుత్వం దళితులకు న్యాయం చేయాలనుకుంటే గత ప్రభుత్వం లాక్కున్న భూములను తిరిగి వారికి అప్పగించి హక్కు పత్రాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో వేల ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయాన్ని ఒక్క దళితునికి భూమి దక్కలేదని అన్నారు. గత ప్రభుత్వం ప్రతి దళితునికి మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పి తూతూ మంత్రంగా కొద్ది మందికి ఇచ్చి డబ్బా కొట్టుకుంటుందని గుర్తు చేశారు. దళితులకు తరతరాల నుండి వస్తున్న భూములను ప్రభుత్వం లాక్కొని డంపింగ్ యార్డ్,హరితహారం,స్మశాన వాటికల నిర్మాణాలకు వాడుకున్నాయని అన్నారు. ఇప్పటికైనా కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల భూ సమస్యపై స్పందించి వారికి న్యాయం చేయాలని కాశీం కోరారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కన్వీనర్ దొంద్రపల్లి రవీందర్, అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్,దళిత సంఘాల నేతలు రాగుల రాములు,మారుపాక అనిల్,గుంటి వేణు,మార్వాడి సుదర్శన్,గొట్టే రుక్మిణి,జక్కుల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఆషాడ మాసం ఆదివారం పురస్కరించుకొని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలు పోచమ్మ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తమ కుటుంబ సభ్యులను చల్లంగా చూడాలంటూ అమ్మవారికి బోనాల సమర్పించారు. ఆషాడ మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని పోచమ్మ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి ముఖ్యంగా ఈ ఆదివారం చివరి ఆదివారం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చే ఆదివారం అమావాస్య అవుతుండగా





ప్రజలు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని తమ కుటుంబ సభ్యులను చల్లంగా చూడాలని వేడుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల మధ్య పురవీధుల గుండా ఊరేగుతూ పోచమ్మ దేవాలయాలకు చేరుకొని వండిన బోనం నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. భక్తుల రద్దీ ఎక్కువ ఉండడంతో ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశారు. మరోవైపు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఘనంగా మహంకాళి బోనాలు

**- బోనాలు ఎత్తుకొని ఆలయానికి చేరిన మహిళలు, గ్రామస్తులు**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మహంకాళి దేవి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున ప్రతి ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయలుదేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. బైండ్ల వారి ఆటపాటలతో శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు యువకుల కేరింతల మధ్య బోనాల ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తు లంతా మహంకాళి దేవి ఆలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లెల చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు.

# బిజెపి మండల కార్యవర్గ సమావేశం..

**- మండల పార్టీ అధ్యక్షుడు గంట అశోక్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రం లోని రెడ్డి సంఘం భవనంలో ఆదివారం మండల బిజెపి కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు గంట అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పార్టీ సంస్థ గతంగా బలోపేతం చేయాలని పెద్ద ఎత్తున బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయాలన్నారు. పార్టీని బూతు స్థాయిలో బలోపేతం చేయాలని వచ్చే స్థానిక ఎన్నికలలో అత్యధిక స్థానాలలో గెలుపొందేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులుకొక్కు దేవేందర్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధులు దైవసాని కృష్ణ గడ్డమీద ప్రసాద్ రెడ్డి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్, మండల ప్రధాన కార్య దర్శిలు కృష్ణ కాంత్ యాదవ్,మహేష్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేష్ మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి,మాజీ నాయకులు రాజిరెడ్డి డాక్టర్ సత్యనారాయణ గాండ్ల రాజ్యం దేవేందర్ గౌడ్ ఆంజనేయులు రవీందర్ గణేష్ రెడ్డి ఏలేందర్ విగ్నేష్ దుర్గేష్ బోదాసు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారుమైసమ్మ తల్లి బోనాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని సిరిసిల్లలోని సుభాష్ నగర్ లో సామల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. స్థానిక సుభాష్ నగర్ లోని వాటర్ ట్యాంకు వద్ద కొలువైన బంగారు మైసమ్మ తల్లికి డప్పుచప్పుళ్ళ మధ్య శివసత్తుల నృత్యాల ఊరేగింపుతో ప్రజలు బోనాలను సమర్పించారు. పిల్లా పాపలతో కలిసి కుటుంబ సభ్యులంతా ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సామల సుప్రియ శ్రీనివాస్,లగిసెట్టి అన్నపూర్ణ, ప్రకాష్, చిప్ప పోశెట్టి, ప్రసాద్, ఎర్రగుంట మహేష్, గెంట్యాలమల్లేశం, పట్టాభి సత్యనారాయణ, సరిత, లలిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఆటో రవాణా చార్జీలకై రూ.20వేల ఆర్థిక చేయూత.

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు డా. బిగుల్ల బాబు తమ పాఠశాలలో ఇటీవల పదవ తరగతి పూర్తి చేసిన ఉప్పులేటి సిద్ధార్థ యొక్క 4.స. రాల ఆటో చార్జీలబకాయిలు రూ. 20వేల నగదును ఆటోడ్రైవర్లు గొడుగు తిరుపతి, అంజయ్యలకు ఆదివారం అందజేశారు. వంతడుపుల గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని విద్యార్థి సిద్ధార్థ తమ పాఠశాలలో చేరినప్పుడు డ్రైవర్ చింతకింది రవితో పాటు ఆటో యూనియన్ సభ్యులు, ఇతర దాతల సహాయంతో ఆరవ తరగతి పూరి చేశాడు. తదుపరి డ్రైవర్లుసిద్ధార్థ తాతయ్య కామ రాజయ్య విరాళాల కోసం డాక్టర్ బాబు ను సంప్రదించగా వారి విజ్ఞప్తి మేరకు ఏడు నుండి పదవ తరగతి పూర్తయ్యే వరకు అన్ని రకాల నోట్స్ పుస్తకాలు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. విద్యార్థి యొక్క ఆటో చార్జీలు తానే భరిస్తానని , ఇచ్చిన మాట ప్రకారం బకాయిలను చెల్లించారు. తక్కువ ఛార్జీలు తీసుకున్నందుకుగాను డ్రైవర్ గొడుగు తిరుపతికి ఉపాధ్యాయుడు బాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డా. బిగుల్ల బాబును ఆటో డ్రైవర్లు గొడుగు తిరుపతి, బొప్ప రాములు, రవి, మహేష్ ,నరేష్, రంజిత్, బాలయ్య,తెలంగాణ శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

**తిమ్మాపూర్ మండలం మహాత్మ గ్రామంలో మానేరు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు బోనాలతో అమ్మవారికి నైవేద్య సమర్పించారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు .**





## ఆరు గ్యారంటీల అమలుకు బడ్జెట్ లో భరోసా లేదు

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, వీణవంక**

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని, నేడు ఆ స్కీముల అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కనీసం బడ్జెట్ లోనైనా ఆ పథకాలకు భరోసా దక్కలేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు. ఆదివారం వీణవంక మండలంలో ప్రధాని మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన వీక్షించారు. అనంతరం గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మన్ కి బాత్ ప్రోగ్రాం ద్వారా ప్రధాని మోదీ మన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసే "హర్ ఘర్ తిరంగా "కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేసి దేశ ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు. దేశ



ఐక్యతకు సంబంధించిన ఇట్టి అద్భుత కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అలాగే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో 13 హామీలు ఉన్నాయని, ప్రస్తుతం కేవలం నాలుగు మాత్రమే అమలు చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఏడు నెలల కాలం గడిచిన అతిగతి లేదన్నారు. బడ్జెట్ లో కొన్నింటికి నామమాత్రము నిధులు కేటాయించి, కొన్ని అంశాలను పేర్కొని కొన్నింటిని అమలు ఊసే లేకుండా చేసిందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా మహాలక్ష్మి లో మహిళలకు సహాయం లేదని, రైతు భరోసా కు భరోసా లేదని, ఇందిరమ్మ పథకం, యువ వికాసం, చేయూత స్కీమ్ ల భవిష్యత్తు ఏంటో అర్థం కావడం లేదన్నారు. ఆరింటికి నో గ్యారెంటీ అనేది స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిందని అన్నారు. ప్రజల జీవితాలతో చెలగాట మాడి, స్కీముల పేరిట నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం లభిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జీ తిప్పని సమ్మయ్య, నాయకులు సతీష్ కుమార్, హరీష్, శ్రీనివాస్, మహేందర్, లడ్డు, మహేష్, వెంకటేష్, అరవింద్, రాజేశం, మల్లయ్య పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**- వర్షాభావ పరిస్థితుల్లో వారి సేవలు అమోఘం**

**సూర్య, వీణవంక**

గ్రామాల్లో జరిగే ప్రభుత్వ పనుల్లో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకం.... తెలంగాణ ఉద్యమంలోనూ వీరు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలను గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాల్లో విజయవంతంగా అమలు చేస్తున్నారు. మురుగు కాలువలలో పనిచేస్తూ అనారోగ్యాలను లెక్కచేయకుండా చాలీచాలని వేతనాలతో జీవనాన్ని కొనసాగిస్తున్నారు. మురుగును చూస్తేనే చీదరించుకునే ఈ రోజుల్లో మురుగు నీటితో పాటు



వ్యర్థాలను, పారిశుద్ధ్య పనులను నిత్యం చేస్తూ తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా కృషి చేస్తున్నారు. వీళ్ళ కృషికి ఎవరైనా సలాం కొట్టాల్సిందే...... కరోనా సమయంలో కార్మికుల సేవలు వెలకట్టలేనివని చెప్పకనే చెప్పవచ్చు... కరోనా సమయంలో నిత్యం పనులు చేస్తూనే.. ఓవైపు ఎవరైనా మర ణిే స్త అన్ని వారై అంత్యక్రియలను నిర్వహిం చారు. విధి నిర్వహణలో వీరి పని అందరితో జేజేలు కొట్టించిన.... కానీ ఇంట్లో మాత్రం వీరికి కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యే వారు. అయినా వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారు నిత్యం పనులను కొనసాగేంచేవారు. ఇలానే వర్షాకాలంలో కూడా వారి బాధలు వర్ణాతీతంగా ఉంటాయి. గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా వీణవంక మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తమ



విధులను నిర్వహిస్తున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు బారిన పడకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకే గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు రోడ్లను మురికి కాలువలను శుభ్రం చేస్తున్నారని గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రభాకర్, గ్రామపంచాయతీ కార్మికులు దాసర వెంకటేష్, దాసరి శ్రీను, దాసరపు రాజు, పోరం అవినాష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ బోనాల మహోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎం.ఆర్. మున్నూరు కాపు సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా పోచమ్మ బోనాలను నిర్వహించారు. ఈ వేడుకలకు కరీంనగర్ డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణి, మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, ఎం.ఆర్. .మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు రాజేందర్, అధ్యక్షులు నాంచారి రాజయ్య, ప్రధానకార్యదర్శి వేదంతం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు చల్ల హరికృష్ణ, శ్రీరామ్ నరేందర్, కమిటీ సభ్యులు , కుల పెద్దలు,మున్నూరు కాపు మహిళలు పెద్ద ఎత్తున పోచమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల సర్వజనులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంట వృద్ధి చెంది పిల్లజెల్లా చల్లంగుండాలని నగర ప్రజలు సుఖసంతోషాల తో ఉండాలని పోచమ్మ తల్లి ని వేడుకున్నారు.

## బోనాల పండుగ లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని చిలుకవాడ, మోతే చెరువు సమీపాన వెలసిన వరాల పోచమ్మ తల్లినీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ, చివరి ఆదివారం కావడంతో ప్రజలు అందరూ ఉత్సాహంతో పండుగను జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ముఖ్యంగా హైందవ సమాజం ఆడబిడ్డలు అందరూ అమ్మవారిని కొలిచి అమ్మవారి దీవెనలను పొందే విధంగా పూజించడం మన ఆచారమని, మోతే చెరువు సమీపాన వెలిసిన వరాల పోచమ్మ తల్లి ఈ ప్రాంతాన్ని జగిత్యాల పట్టణానికి అండగా నిలిచి ఎవరికి ఏ ఆపద రాకుండా చూడాలని, పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి ప్రభుత్వ పరంగా వ్యక్తిగతంగా సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులి శేఖర్ , ముకేష్ కన్నా , రాజేష్ కన్నా , నరేష్ , సందీప్ , సన్నీ , చారి , స్థానికులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.